జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 17-5-2025 


# ఉపాధిహామీ పనుల్లో అక్రమాలకు చెక్



- విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలతో నిఘా - ప్రతీ శుక్రవారం రోజ్‌గార్ దివస్ పేరిట సమావేశాలు - జిల్లాలో పూర్తి కావస్తున్న కమిటీల నియామకాలు

పెద్దపల్లి : ఉపాధిహామీ పథకం పనుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామస్థాయిలో విజిలెన్స్ మాని టరింగ్ కమిటీలను నియమిస్తున్నారు. జిల్లాలో 266 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. డిజిటల్ ట్రాకింగ్. రియల్ టైం రిపోర్టింగ్ ద్వారా ఉపాధిహామీ పథకాన్ని బలోపేతం చేయడంతోపాటు పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు కమిటీలను వేస్తున్నారు. గతం లోనూ ఈ కమిటీలు ఉన్నప్పటికీ, నామ్‌కే వాస్తేగా పని చేశాయి. కమిటీలు పకడ్బందీగా పని చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ కూలీలు, ఇతరులు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఉండేందుకు 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తీసుక వచ్చింది. ఈ పథకం ద్వారా యేటా జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలకు 100 పని దినాలు కల్పించాలని లక్ష్యం విధించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వమే నిధులను కేటాయిస్తోంది. కేటాయించిన నిధుల్లో 60 శాతం నిధులను కూలీలకు, 40 శాతం నిధులను మెటీరియల్ కాంపొనెంట్ పనులకు వెచ్చించాలని చట్టంలో పేర్కొన్నారు. ఏడాదికి సరిపడా ఉపాధి పను లను గుర్తించేందుకు యేటా నవంబర్, డిసెంబర్‌లో పనులను గుర్తిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు కేటాయించే పని దినాలు, బడ్జెట్‌ను, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు కేటాయిస్తుంది. జిల్లాలో 1.19 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులను జారీ చేయగా, వీటిలో 2.44 లక్షల మంది కూలీలు ఉన్నారు. పెద్దపల్లి జిల్లాకు యేటా 20 నుంచి 27 లక్షల వరకు పని దినాలను లక్ష్యంగా విధిస్తున్నది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం జిల్లాకు 13.99 లక్షల పని దినాలను మాత్రమే కేటాయించింది. ఉపాధి పనులు పారదర్శకంగా జరిగేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు పర్యవేక్షించనున్నాయి.

## చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

మిగతా 7లో...

## కామన్‌గా చెప్పా..

### నా వ్యాఖ్యలు వక్రీకరించారు

**వరంగల్, మే 16:**



ఫైళ్ల క్లియరెన్స్ కోసం మంత్రులు డబ్బులు వసూలు చేస్తారని.. కానీ తాను అలా చేయను అంటూ తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. మంత్రులపై ఆమె చేసిన వ్యాఖ్యలు గందరగోళానికి దారి తీశాయి. అయితే ఈ కామెంట్స్‌పై మరోసారి స్పందించారు మంత్రి కొండా సురేఖ. ‘నా వ్యాఖ్యలను పూర్తిగా వక్రీకరించారు. మంత్రులు కమిషన్ తీసుకుంటారని కామన్‌గా చెప్పాను. బీఆర్ఎస్ పెయిడ్ వాళ్ళు కావాలని దీన్ని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు కమిషన్ తీసుకొని పనులు చేశారు. గత బీఆర్ఎస్ పార్టీలో మంత్రులుగా పనిచేసిన వాళ్ళు సెల్ఫ్ ఎంక్వైరీ చేయించుకోండి. మంత్రి కాకముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత పెరిగిందో ఎంక్వయిరీ చేయించండి. నిజాలు బయటకు వస్తాయి’ అని అన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ



**జమ్మికుంట,మే16( ప్రజాజ్యోతి ):**
జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలో శుక్రవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ... ఏడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వస్తుందని, జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుందని అన్నారు.. ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడాలి.చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగీ, మలేరియా, చికన్ గున్యా లాంటి జ్వరాలు రాకుండా ఉండాలంటే తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలి..దోమలను పారదోలే మందులను ఉపయోగించాలి. సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలి. పాత సామాన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలి.పూలకుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. తాజానీటిని కూడా కాచి చల్లార్చి తాగాలి. నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయి. శుద్ధమైన నీటినే తాగాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ అవగాహన ర్యాలీలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ చందన, డాక్టర్ మహెూన్నత పటేల్,డాక్టర్ హిమబిందు,డాక్టర్విజయ్కుమార్,మోహన్రెడ్డి హెల్త్ఎడ్యుకేటర్,సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ,కుసుమ కుమారి,సదానందం ఆరోగ్య శాఖ సిబ్బందినరేందర్,సరళ, వనజ,మంజుల,సాజిదా పర్వీన్,వాణి,రజిత,రాధ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా, హెడ్ కానిస్టేబుల్ లకు ఎఆర్ ఎస్ఐ లుగా పదోన్నతి

**పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం**

**: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 16:**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమీషనరేట్ అర్మ్డ్ విభాగం లో పనిచేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా, హెడ్ కానిస్టేబుల్ లకు ఎఆర్ ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా అట్టి అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు .ఈ కార్యక్రమం లో ఆర్ఐ అడ్మిన్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు


**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి**

**-హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**

**-ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**





**కరీంనగర్ బ్యూరో, మే 16, (ప్రజాజ్యోతి):**
యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్న విషయం ప్రజలకు చెప్పాలని అన్నారు.రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు.జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 328 కొనుగోలు కేంద్రాల ద్వారా 2 లక్షల 39వేల 996 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేశామని తెలిపారు. 29,630 మంది రైతులకు రూ.445.23 కోట్లు జమ చేశామని వివరించారు. 80 శాతం మంది రైతులకు చెల్లింపులు పూర్తయ్యాయని అన్నారు. 70 కొనుగోలు కేంద్రాల్లో 100% కొనుగోళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రోజుకు సుమారుగా 8300 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌర సరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి రామానుజం పాల్గొన్నారు.

# దుక్కి దున్నకుండా పంటల సాగు పై రైతులకు అవగాహన సదస్సు






**జమ్మికుంట, మే16( ప్రజాజ్యోతి )::**
జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నాబార్డు వారి ఆర్థిక సహకారం తో దుక్కి దున్నకుండా పంటల సాగు – సగుణ పునరుత్పాదక పద్ధతి ప్రాజెక్టు ప్రారంబోత్సవ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమనకి ముఖ్య అతిథిగా విచ్చేసిన జయప్రకాష్, డి.డి. యం జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు, కరీంనగర్ మాట్లాడుతూ నాబార్డ్ వారి ఆర్థిక సహాయం తో కరీంనగర్ లోని 3 మండలాల్లోనీ 16 గ్రామాల్లోని 25 మంది రైతులతో ఒక్కక్కరి చొప్పున 25 ఎకరాలలోని వ్యవసాయ క్షేత్రం లో ఈ దుక్కి దున్నకుండా పంటల సాగు పైన ప్రయోగాత్మకంగా పరిశీలన చేయడం జరుగుతుందని తెలియచేశారు. అలాగే వ్యవసాయం లో ఇటువంటి నూతన సాంకేతిక పద్ధతులకు నాబార్డ్ వారు ముందు ఉండి ఆర్థికంగా సహాయపడుతూ ప్రోత్సహిస్తామని తెలియచేశారు. శ్రీనివాస్ రావు జిల్లా ఉద్యాన వన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాట్లాడుతూ సగుణ పునరుత్పాదక పద్ధతి నేల రక్షణ కి పునాది లాంటిది. పునాది బాగుంటేనే నేల నిర్మాణం, నేల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ పద్ధతి ఒక సుస్థిర వ్యవసాయ పద్ధతి అని, ఇలా దుక్కి దున్నకుండా చేయడం వల్ల నేల ఆరోగ్యం క్రమక్రమంగా బాగుపడుతుంది అని అంతే కాకుండా రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించవచ్చు అని తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని చెప్పారు.. ఆంజనేయులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ ఇటువంటి నూతన విధానాలను కలిసి కట్టుగా చేయడం వల్ల వాటిలో ఉన్న లోటు పాట్లను సులభంగా తెలుసుకోవచ్చని అలాగే సాంప్రదాయ వ్యవసాయ పద్ధతికి, దుక్కి దున్నకుండా చేసే పద్ధతి కి మధ్య వ్యత్యాసాన్నీ రైతులు గమనించాలని..వాటికి సంబంధించిన సమాచారాన్ని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల నుంచి తెలుసుకోవచ్చని తెలిపారు..ఈ సగుణ పునరుత్పాదక పద్ధతి రూపకర్త శ్రీ చంద్ర శేఖర్ బట్సాలె గూగుల్ మీట్ ద్వారా వారి యొక్క అనుభవాలను హిందీలో రైతులకు వివరించారు.. ఎన్ వెంకటేశ్వర్ రావు ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతిలో అవసరానికి మించి నీటిని అధికంగా వాడడం వల్ల ప్రకృతికి కూడా నష్టం కలుగుతుందని ఈ సమస్యలను అధిగమించడానికి సగుణ పునరుత్పాదక పద్ధతి అనగా దుక్కి దున్నకుండా పంటల సాగు ఉపయోగపడుతుందని ఇది పర్యావరణ హితమైన పద్ధతి అని తెలిపారు. ఇది భూమిని పరిరక్షించే శూన్య సాగు విధానం అని ఈ విధానం లో కలుపు యాజమాన్యం కీలకమైంది అని ..రైతులను ఈ విధానం పైన ఎటువంటి సందేహాలు వున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవాలి అని వివరించారు. డి శ్రీనివాస్ రెడ్డి, సస్య రక్షణ విభాగ శాస్త్రవేత్త గారు ఈ విధానం గురించి రైతులకు కంప్యూటర్ లో ప్రదర్శన ద్వారా క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో హుజూరాబాద్ ఏ డి ఏ, కేవికే శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, రైతు ఉత్పత్తి దారుల సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్థానిక ఎమ్మెల్యే తో కలిసి సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 16:**
రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఉన్న గోడౌన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతులకు సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రైతులకు 50% రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే వానాకాలం పంట కోసం 51 సేల్స్ పాయింట్ వద్ద ఆన్ లైన్ ద్వారా విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో 6 వేల క్వింటాల్లో జీలుగ , 600 క్వింటాళ్ల జనుము విత్తనాలు సబ్సిడీపై పంపిణీ కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. జీలుగ 30 కేజీల బస్తా పై 7125 రూపాయల, జనుము 40 కేజీల బస్తా పై 6275 రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పంట మార్పిడి లో భాగంగా పచ్చిరొట్ట ఎరువులను పెంచడం సేంద్రియ వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం అని నేల సారాన్ని పెంపొందించడంలో సహాయ పడతాయని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, రైతులకు పచ్చి రొట్టె జీలుగు , జనుము విత్తనాలు సబ్సిడీ పై గతం కంటే పెద్ద ఎత్తున ముందస్తుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.వ్యవసాయ శాస్త్రజ్ఞులు పెద్ద ఎత్తున రైతులకు నేరుగా ఆధునిక సాగు పద్ధతుల పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన పంట పండే విధంగా , భూముల సారం కోల్పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యల పై శాస్త్రజ్ఞులు గ్రామాలకు పంపే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో రైతులకు భూసారం కోల్పోకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ అవుట్ పోస్టును సీపీ ఆకస్మిక తనిఖీ




**కరీంనగర్ క్రైం,మే 16 ,ప్రజాజ్యోతి:**
ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్‌ను శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో కమీషనర్ మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు.బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అవుట్ పోస్ట్‌లోని సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.అనంతరం అవుట్ పోస్ట్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి బస్టాండ్ ఆవరణలో నిరంతరం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

# కామ వాంఛ తీరుస్తానంటూ మహిళ పేరిట ఎర

**దోపిడికి పాల్పడ్డ ముఠాలో ఇద్దరు యువకుల అరెస్ట్**



**కరీంనగర్ క్రైం,మే 16 ,ప్రజాజ్యోతి:**
ఒక ముగ్గురు యువకుల ముఠా మహిళల పేరిట కామవంచ తీరుస్తామంటూ మెసేజ్ లు వాట్సాప్ లో పెట్టి ఆకర్షితులైన యువకులతో చాట్టింగ్ లు చేస్తూ మభ్యపెట్టి దోపిడీకి పాల్పడిన సంఘటన కొత్తపల్లి మండలంలో వెలుగు చూసింది. ఈ ముఠాలోని ఇద్దరు యువకులను శు క్రవారం అరెస్టు చేశారు. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని చింతకుంట శాంతినగర్ ప్రాంతానికి చెందిన సరళ సందీప్ (19) మరో ఇద్దరు స్నేహితులు మల్కాపూర్ లక్ష్మి పూర్ ప్రాంతానికి చెందిన పొన్నాల ప్రణయ్ కుమార్ (18) ఎండి రెహాన్ లు జల్సాలకు అలవాటు పడి ఖర్చులకు డబ్బులు సరిపోక దోపిడీలకు పాల్పడేందుకు కొత్త రకం పన్నాగం పన్నారు.మహిళ పేరిట కామవంచ తీరుస్తానంటూ వాట్సాప్ లో యువకులకు మెసేజ్ చేస్తారు.ఆ మెసేజ్ లకు స్పందించి ఆకర్షితులైన యువకులను చాటింగ్ లతో మభ్యపెట్టి మభ్యపెడుతారు.ప్రధాన నిందితుడు సరళ సందీప్ ఈనెల 6న తన ఫోన్ నెంబర్ ద్వారా మంచిర్యాల ప్రాంతానికి చెందిన హరిబాబు (25) కు వాట్సాప్ లో హాయ్ అయాం పూజ అంటూ మెసేజ్ చేశాడు.ఆ మెసేజ్ కు స్పందించి మంచిర్యాల ప్రాంతానికి చెందిన యువకుడు చాటింగ్ ప్రారంభించాడు.కామవాంఛ తీరుస్తానంటూ ఆశ చూపడంతో అది నమ్మిన యువకుడు ఈనెల 11న కరీంనగర్ కు చేరుకున్నాడు.తనతో చాటింగ్ చేస్తున్న మొబైల్ నెంబర్ కు ఫోన్ చేశాడు.తను కరీంనగర్ కు చేరుకున్నట్లు చెప్పాడు.పథకం ప్రకారం దోపిడీ చేసేందుకు సిద్ధమైన ముగ్గురు యువకులు కొత్తపల్లి మండల కేంద్రంలో రమ్మని పిలిచారు. ఇందులో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై సదరు యువకుడి వద్దకు చేరుకుని ముందే అనుకున్న ప్రకారం తాము ఎక్కడైతే దోపిడీ చేయాలని నిర్ణయించుకున్నారో ఆ ప్రాంతానికి తీసుకెళ్లి బాధితుని దగ్గర నుండి రూ.22 వేలు దోపిడీకి పాల్పడ్డారు,ఈ ముగ్గురు ముఠా సభ్యుల దోపిడీకి గురైన బాధిత యువకుడు కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా కొత్తపల్లి ఎస్సై ఎస్ సాంబమూర్తి ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం రేకుర్తి బస్టాండ్ ప్రాంతంలో పై నేరానికి పాల్పడిన ఇద్దరు యువకులను గుర్తించి అరెస్టు చేశారు.ఈ యువకులను అరెస్ట్ చేసి,వారు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి సమక్షంలో హాజరుపరిచారు,

## మండలంలో గుడుంబా స్థావరాలు పై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

**నాటు సారా గుడుంబా తయారీ చేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవు.**

**మంథని ఎక్సైజ్ ఎస్సై సాయిరాం..**



**ముత్తారం మే ,16 (ప్రజా జ్యోతి):**
మండలంలోనీ పలు గ్రామాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మంథని ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నాటు సారా తయారీ కేంద్రాలపై తనిఖీ నిర్వహించారు. తనిఖీలలో భాగంగా మండలంలో ని లక్కారం, కాశీపేల్లి, మచ్చుపేట మొదలగు గ్రామాలలోని నాటు సారాయి అమ్మకాలు జరుపుతూ పట్టుబడిన వ్యక్తులను మండల తాహసిల్దార్ ఎదుట ఒక సంవత్సరం కాలానికి ఒక లక్ష రూపాయల జరిమానాకి బైండోవర్ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నాటు సారా తయారీ చేసేవారైనా రవాణా చేసి అమ్మిన వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సాయికుమార్ సిబ్బంది రాజేందర్ రాజ్ కుమార్ శ్రీను రవి పాల్గొన్నారు.

## సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా పతినిధి, ( ప్రజా జ్యోతి), మే 16:** యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు పత్రికా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, యాసంగి పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుందని అన్నారు. జిల్లాలో 319 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇప్పటి వరకు 35 వేల 7 మంది రైతుల నుంచి 592 కోట్ల 78 లక్షల విలువ గల 2 లక్షల 56 వేల 810 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి , 30 వేల 210 మంది రైతులకు 500 కోట్ల 12 లక్షల రూపాయల చెల్లింపులు పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 16 నాటికి 2022-23 సంవత్సరంలో లక్షా 13 వేల 703 మెట్రిక్ టన్నులు, 2023-24 సంవత్సరంలో 2,32, 281 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుత సంవత్సరం 2 లక్షల 56 వేల 810 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేస్తున్నామని, రెండు మూడు రోజులలో సన్నారకం ధాన్యం బోనస్ డబ్బులు సైతం జమ అవుతాయని అన్నారు. రాబోయే వారం పది రోజులలో మరో 60 నుంచి 70 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని తెలిపారు. రైస్ మిల్లులకు రైతులకు సంబంధం లేకుండా చర్యలు తీసుకున్నామని రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూస్తున్నామని అన్నారు. రవాణా వాహనాలు , హమాలీ కూలీల కోరత రాకుండా జాగ్రత్త వహించామని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ , తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో అట్టహాసంగా చిరుతల రామాయణం ప్రారంభం

**సీతారాముల వారి కల్యాణానికి పట్టు వస్త్రాలను అందజేసిన మాజీకార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్..**

**30వేల విలువచేసే సామాగ్రిని అందజేసిన మురళి గౌడ్ కు కళాకారుల కృతజ్ఞతలు..**



**చిగురుమామిడి మే 16(ప్రజా జ్యోతి):**
మానవ సంబంధాలను గుర్తు చేసేదే చిరుతల రామాయణమని,కళనే నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని హైదరాబాద్ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ కోరారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాత్మగాంధీ చౌరస్తాలో చిరుతల రామాయణాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అతిథులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్ల కొమురయ్య, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి అందే స్వామిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చిరుతల రామాయణాన్ని ప్రారంభించారు. ఈ చిరుతల రామాయణంలో సీతారాముల వారి కళ్యాణ మహొత్సవానికి మాజీ కార్పొరేటర్ మురళి గౌడ్ కుటుంబ సభ్యులు పట్టవస్త్రాలను డప్పు చప్పుల్లతో వారి ఇంటి నుండి తీసుకువచ్చారు. 30వేల రూపాయల విలువచేసే సామాగ్రిని మురళి గౌడ్ కళాకారులకు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రామాయణం మనుషుల సంబంధాలను పూర్తిగా వివరిస్తాయని,ఈ 3రోజుల చిరుతల రామాయణంలో ప్రతి ఒక్కరు కొన్ని సందర్భాల్లో ఏడుస్తూ,నవ్వుతూ ఉంటారని గుర్తు చేశారు. సీతాదేవి స్త్రీలకు ఆదర్శమని,మానవజాతికే అన్నదమ్ములంటే రామలక్ష్మణులు ఆదర్శమన్నారు. రామలక్ష్మణులు తండ్రి మాటలు జవదాటలేదని ప్రజలకు వివరించారు. నిత్యం టీవీలు,ఫోన్లతో కుస్తీ పడుతూ ఇబ్బందులు పడుతున్న నేటి రోజుల్లో చిరుతల రామాయణం లాంటి కథలు ప్రదర్శించడం అభినందనీయమని కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి,కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్,రాష్ట్ర కార్యదర్శి పెనుకుల తిరుపతి,మాజీసర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,చిట్టుమల్ల రవీందర్, చెరుకు సంజీవ్,పోటు మల్లారెడ్డి, పూల లచ్చిరెడ్డి,న్యాయవాది బెజ్జంకి రాంబాబు,రాకం అనిల్, చందబోయిన సంపత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

**-మంత్రి పొన్నం ప్రభాకర్.-ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్న మంత్రి...**

**- ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం,గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి..**

**- ఆలయం వద్ద మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు...**

**- రథోత్సవాన్ని లాగి భక్తుల్లో జోష్ నింపిన మంత్రి..**



**చిగురుమామిడి మే 16 (ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొని గ్రామస్థులతో కలిసి మంత్రి రథాన్ని లాగి భక్తుల్లో జోష్ నింపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సుందరగిరి కోరమీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకమైన బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. దేవాలయానికి కమిటీ హాల్ నిర్మాణం,కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణం,ఫంక్షన్ హాల్ నిర్మాణం ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించారు. వర్షం వచ్చినప్పుడు దేవాలయంలోకి వరద నీరు వస్తుందని నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు సంబంధించి నిత్య పూజలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నమని,కాళేశ్వరం సరస్వతి పుష్కరాలుప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. ప్రజలంతా పుష్కరాల్లో పాల్గొనాలని అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులకు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉందని,పుష్కరాల్లో పాల్గొని విజయవంతం చేయలన్నారు. సరస్వతి పుష్కరాలు మన ఉమ్మడి జిల్లాలో ఉన్నాయని,కాళేశ్వరం వద్ద ప్రాణహిత గోదావరి,సరస్వతి కలిసే త్రివేణి సంగమం వద్ద ముఖ్యమంత్రితో కలిసి పుష్కర స్నానం ఆచరించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగేలా దేవుడి ఆశీర్వాదం ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సిద్దిపేట గ్రంథాల సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్,ఆలయ అర్చకులు శేషం నరసింహచార్యులు,శేషం నవీన్ చార్యులు,ఆలయ కార్యనిర్వహణ అధికారి బూట్ల కవిత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది**

**పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో**

**ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 16:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31



వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ



**ఇల్లందకుంట,మే16( ప్రజాజ్యోతి ):** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తులసీ దాస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు..ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు హాజరై మాట్లాడుతూ... డెంగ్యూ జ్వరం నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లోనే డెంగ్యూ లార్వా దోమగా మారుతుంది..వర్షాకాలంలో తమ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలువ లేకుండా ఉంచుకోవాలి సూచించారు..సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలి. పాత సామాన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలి.పూలకుండీలు,డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి.తాజానీటిని కూడా కాచి చల్లార్చి తాగాలి, నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయి..శుద్ధమైన నీటినే తాగాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్.. సి హెచ్ ఓ శ్యామల, ల్యాబ్ టెక్నీషియన్ సంజీవ్ సూపర్వైజర్లు శ్రీనివాస్, విజయ శ్రీ, బాల శోరి ఆశ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర జవానులకు వందనాలు

**-19న జరిగే తిరంగా యాత్రను విజయవంతం చేయండి- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ బ్యూరో, మే 16, (ప్రజాజ్యోతి):** ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 19వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణచౌక్ చౌరస్తా నుండి టవర్ సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని , ప్రోగ్రాంను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.మే 19 సాయంత్రం 5 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుందనీ, బిజెపి శ్రేణులు అందరూ ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తగిన కృషి చేయాలన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు.ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, .26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన



రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు.భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులుగడిపేలాచేశారని,రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు.ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా , మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు ఇంద్ర పార్క్ వద్ద ధర్నా



**గోదావరిఖని , మే 16 (ప్రజా జ్యోతి):** సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు ఆందోళనకు దిగారు.శుక్రవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు.ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు,అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమల,ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,జిల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టి యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్ హాజరై సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సాదినేని మాట్లాడుతూ ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,సింగరేణిలో గత 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసి అనారోగ్య కారణాల వల్ల కార్పొరేట్ మెడికల్ బోర్డుచే మెడికల్ ఇన్వాలిడెట్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు రెండు పేర్లు ఉన్నాయని కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక ఎలాంటి ఉపాధి మార్గం లేక కార్మికుల పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని వాపోయారు.వారి కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు.గతంలో మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం,ప్రభుత్వం చొరవ తీసుకుని మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్ అధ్యక్షతన జరిగినమారుపేర్ల బాధిత సంఘం నాయకులు ఓం ప్రకాష్,తిరుమల శ్రీనివాస్,రామిల్ల సందీప్,పల్లె సంతోష్,బాబు లతో పాటు 100 మంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ముత్తారం మే,16 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఓడేడు గ్రామంలో సముద్రాల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం రోజు వారి 11వ దశదినకర్మ కార్యక్రమంలో మండల బి.ఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి పాల్గొని సముద్రాల ఓదెలు ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ సీనియర్ నాయకులు బొమ్మిడి మల్లేష్, బిక్కినేని శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు

**..... రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి**

**హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**

**ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 16:**
యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గని బ్యాగ్, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మందు లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో మట్టిని తరలిస్తున్న లారీలను అడ్డుకున్న దళిత యువత



**సుల్తానాబాద్, మే 16. ( ప్రజా జ్యోతి):**
మండలంలోని నారాయణపూర్ శనిగకుంట అన్యాక్రాంతానికి గురవుతోందని గతంలో ఇదే శనిగ కుంటలో దళితులు సాగు చేసుకుని జీవనోపాధి పొందారని అలాంటి శనగకుంటలో కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు తక్కువ రాయాల్టీ చెల్లించి పెద్ద మొత్తంలో మట్టిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తే అడ్డుకున్నందుకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాజీ ఎంపిటిసి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత మండల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం శనిగ కుంట వద్ద విలేకరులతో మండల రమేష్ మాట్లాడుతూ జిల్లా అధికారుల అనుమతుల మేరకు ఇటుక బట్టి వ్యాపారులు మట్టిని తీసుకుపోవడం తప్పు పట్టడం లేదని దానికి మేము వ్యతిరేకం కాదని కానీ గోరంత రాయల్టీ చెల్లించి కొండంత మట్టిని తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇదేంటని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టుతామంటూ భయభ్రాంతులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు ఎస్సీ కాలనీ వాసులకు ఉన్నటువంటి రేషన్ కార్డులను తొలగించడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు కూడా ఎలా వస్తాయో చూస్తామని బెదిరిస్తున్నారని ఎస్సీ కాలనీవాసులు స్పష్టం చేశారు. శాంతియుతంగా అడ్డుకుంటే తప్పేముందని వారు ప్రశ్నించారు. ఇటుక బట్టి వ్యాపారులు వారి ఒప్పందం మేరకు మాట ఇచ్చి తప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి శంకర్, , కల్లేపల్లి శంకర్, కల్లేపల్లి శ్రావణ్, కల్లేపల్లి సాయి, కల్లేపల్లి తిరుపతి, పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వైద్యాధికారి డాక్టర్ సరోజ**

**చేన్నరావుపేట మే16( ప్రజా జ్యోతి):**
డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు దోమల నివారణకు జాగ్రత్తలు ప్పటించాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలు నివారణించి డెంగ్యూ జ్వరం రాకుండా కాపాడవచన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, కీర్య, ప్రేమలత, నర్సింగ్ ఆఫీసర్ ఎస్తేర్, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, వైద్య సిబ్బంది, సురేందర్, లింగమూర్తి, సరియా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల అన్నదాన కార్యక్రమం

**చెన్నారావు పేట మే 16 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో హనుమాన్ స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ భూక్యాహుసైన్ నాయక్ దొంతరాబోయిన కొమ్మలు ఎన్ హెచ్ ఆర్ సి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ ఎన్ హెచ్ ఆర్ సి చెన్నారావుపేట మండల కమిటీ సభ్యులు నూనె తిలక్ వెంకటేశ్వర్లు నరేష్ సాత్విక్ కొంకల రామ్ చరణ్ బిట్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఇరువైపులా ఉన్న తుమ్మ చెట్లు తొలగింపు

**శాయంపేట మే 16 ప్రజా జ్యోతి :** మాందారి పేట నుండి గట్ల కనపర్తి వెళ్ళు దారిలో తుమ్మ చెట్లు ఏపుగా ఎదిగి రోడ్డును కమ్మేసాయి, దీంతో మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంది. ఇది గమనించిన స్థానిక ఎస్సై పరమేష్ వారి సిబ్బందితో కలిసి జెసిపి సహాయంతో రోడ్డు ఇరువైపుల ఉన్న చెట్లను తీయించారు.

# ఆపరేషన్ వాకర్స్

**- చక్రం తిప్పిన బిఆర్ఎస్ నాయకులు - అసోసియేషన్ ఎన్నికల్లో వారిదే హవా...**

**- 1,50,000 కు అధ్యక్ష పదవిని అమ్మేసిన వాకర్స్ - నాయకులకు ఎంత... వాకర్స్ కి ఎంత..?**

**- గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు సాధ్యమేనా..- అసోసియేషన్ పేరుతో సొమ్ము చేసుకునేది ఎవరు**



**హుజురాబాద్, మే 16, ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు... మునిసిపల్ ఎన్నికల కోసమా...లేదా రాజకీయ నాయకుల జేబులు నింపేందుకు ఆపరేషన్ వాకర్స్ నడుస్తుందా... అన్నట్లుగా సాగుతున్నాయి ఈ ఎన్నికలు... ఎన్నిక ఏదైనా మాదే ఆధిపత్యం... అంటూ నాయకులు వారి పని సజావుగా చేసుకుంటున్నారు. హుజురాబాద్ రాజకీయాలను ఒంటి చేత్తో శాసిస్తూ అందిన కాడికి దండుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని అపవాదు సైతం లేకపోలేదు. అసోసియేషన్ ఎన్నికల్లో సైతం రాజకీయ నాయకులు చేరి అసోసియేషన్ ఎన్నికల్లో రాజకీయం చేస్తున్నారు... అసోసియేషన్ కు కొంత... మాకు కొంత అని ముందే డీల్ చేసుకొని ఓ పదవిని ఏకగ్రీవం చేసినట్లు పట్టణంలో పుకార్లు షికారు కొడుతున్నాయి. ఆరోగ్యంగా ఉండేందుకు వాకింగ్ చేసే వాకర్స్ ను రాజకీయ నాయకుల్లా మార్చి అసోసియేషన్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షల రూపాయలను వెచ్చించి ఈ ఎన్నికలను ఖరీదైన ఎన్నికలుగా మారుస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ఉద్యోగులు , వ్యాపారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వ్యక్తులు ఉదయం, సాయంత్రం హై స్కూల్ మైదానంలో వాకింగ్ చేస్తుంటారు. గత నాలుగేళ్ల క్రితం నుండి అసోసియేషన్ ఏర్పాటు చేసి 400 మంది సభ్యులుగా చేర్చుకున్నారు. నాటినుండి అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకుంటున్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఆ ఎన్నిక చాలా ఖరీదైంది. సభ్యులను మభ్య పెట్టేందుకు విందులతోపాటు అసోసియేషన్ కి డబ్బులు అప్పజెప్పే పరిస్థితి నెలకొని ఉందంటే ఈ ఎన్నికల వెనుక ఎంత రాజకీయం జరిగిందో అర్థం చేసుకోవచ్చు.

**- చక్రం తిప్పిన బిఆర్ఎస్ నాయకులు:**

బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు వాకర్ అసోసియేషన్ లో మెంబర్లుగా ఉండి తమ స్వలాభం కోసం యూనియన్ ఎలక్షన్ లను ఏకపక్షంగా వ్యవహరించి తాము ఎంపిక చేసిన అభ్యర్థిని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించి లక్షల రూపాయలు దండుకున్నారని పుకార్లు షికార్లు కొడుతున్నాయి. వాకర్స్ అసోసియేషన్ లో టిఆర్ఎస్ నాయకులే ఎక్కువ శాతం ఉండడంతో వారు చెప్పిందే వేదంగా నడుస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

**హై స్కూల్ మైదానంలో వాకింగ్ ట్రాక్ సాధ్యమేనా...**

గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హై స్కూల్ గ్రౌండ్ ను మినీ స్టేడియం గా ఏర్పాటు చేస్తామని 10 కోట్ల నిధులు కేటాయించి ఎలాంటి కార్యాచరణ లేకుండా గాలికి వదిలేశారు,ఇప్పుడు ఉన్న ప్రభుత్వం పది లక్షల నిధులు కేటాయించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నా తీరుగా తయారైంది. కానీ ఇటీవల వాకర్ అసోసియేషన్ కోసం ఇచ్చిన లక్ష 50 వేల రూపాయలతో వాకింగ్ ట్రాక్ సాధ్యమయ్యేనా అనే చర్చలు పట్టణంలో జోరుగా సాగుతున్నాయి.

**చెక్కు... చెల్లెనా...**


అధ్యక్ష పదవి కోసం ఇచ్చిన చెక్కు చెల్లుతుందా... లేదా.. అనే అనుమానాలు వాకర్స్ మదిలో మెదులుతున్నాయి. అధ్యక్ష పదవిఏలక్ష యాభై వేలు అనే శీర్షికను ప్రజా జ్యోతి దిన పత్రికలో ప్రచురితమైన కథనం వల్ల సదరు అభ్యర్థి తన చెక్కు తనకు తిరిగి ఇవ్వాలంటూ అసోసియేషన్ సభ్యులను వేడుకుంటున్నాడు. దీంతో ఆ చెక్కు చెల్లుతుందో లేదో అన్న అనుమానాలు వాకర్స్ వెలుబుచ్చుతున్నారు.

# సరస్వతి పుష్కరాల్లో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్ ప్రారంభం



**కరీంనగర్ క్రైం,మే 16 ,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర కారాగార శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్ ను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్టాల్ లో ఖైదీలు తయారు చేసిన పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించారని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి సేకరించిన పుష్పాలను వినియోగించి తయారు చేసిన అగరబత్తులు "వేస్ట్ టు వెల్త్" అనే తెలంగాణ కారాగార శాఖ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు.చేతితో తయారు చేసిన సబ్బులు,నేసిన వస్త్రాలు,దుర్రీలు వంటి ఉత్పత్తులు ఖైదీలకు అందిస్తున్న ఉద్యోగపరమైన శిక్షణను ప్రతిబింబించాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఉత్పత్తుల నాణ్యత,సామాజిక స్ఫూర్తి ప్రజలందరినీ ఆకట్టుకున్నాయన్నారు,కార్యక్రమానంతరం, మంత్రులు,అధికారులు పుష్కరాల పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఐఏఎస్,వరంగల్ రేంజ్ డీఐజీ ఆఫ్ ప్రిజన్స్ ఎం. సంపత్,వరంగల్ కేంద్ర కారాగార అధికారి టి. కలాసాగర్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ



**కోనరావుపేట:మే.16(ప్రజా జ్యోతి):** మండలం మల్కపేట గ్రామం పార్టీ సీనియర్ కార్యకర్త చాట్ల రాములు కూతురు వివాహం ధర్మారంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జరగగా ఇట్టి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అతని వెంట మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, దేవదాస్, పాకాల అంజయ్య, మల్లేశం, అంజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపూర్ శివారులో టాటా ఎసి బైక్ ఢీ.. ద్విచక్ర వాహనాదారుడికి తీవ్ర గాయాలు...

**108 అంబులెన్స్ లో తరలింపు..**



**చిగురుమామిడి మే 16(ప్రజా జ్యోతి):** బైకు,టాటా ఏసీ ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడుకి తీవ్ర గాయాలయ్యాయి.విరాల ప్రకారం చెందిన గట్టుదుద్దనపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ హుస్నాబాద్ మండలం మల్లంపల్లిలో వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద కరీంనగర్ నుంచి వస్తున్న టాటా ఏసీ ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి.ఈ క్రమంలో సమాచారం అందుకున్న చిగురుమామిడి 108సిబ్బంది హుటాహుటిన నిమిషాల్లో చేరుకొని క్షతగాత్రున్ని పరిశీలించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోలోజు సదాచారి క్షతగాత్రునికి కాలు,చేయి విరిగిందని గమనించి,రక్తపు గాయాలను అదుపు చేసి, అతనితో ఎవరూ లేనందున వారి బంధువులకు సమాచారం అందించి, పైలట్ సందవేణి శ్రీకాంత్ సహాయంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోలోజు సదాచారిని మండల ప్రజల అభినందిస్తున్నారు.

## ముస్త్యాల గ్రామానికి బోర్ మంజూరు

**- సింగరేణికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**



**రామగిరి, మే 16 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ మంజూరైంది. గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు నీ బోర్ కోసం విజ్ఞప్తి చేయగా, ఆయన తక్షణమే స్పందించి ఆర్‌జీ%-%1 సింగరేణి జీఎం లలిత్ కుమార్‌కు తెలియజేయాగ, వెంటనే చర్యలు తీసుకుని బోర్ మంజూరు చేసి గ్రామంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి శ్రీధర్ బాబు, జీఎం లలిత్ కుమార్, సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులైన వరప్రసాద్, వసంత్ కుమార్, రవిలకు హృదయపూర్వక మాజీ సర్పంచ్ రాములు లావణ్య నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, విజయేందర్ రెడ్డి, పోతరాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.